మా కలం.. మీ గళం..

# మన గళం

RNI : APTEL/ 2017/74310

దిన పత్రిక

## మహనీయుడు...ప్రధాని మోదీ



8లో..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ  ఎడిటర్ : నంద కిషోర్  సంపుటి : 08  సంచిక : 96  గురువారం  18 - 09 - 2025  పేజీలు: 8  వెల: 4

# మెడికల్ కళాశాలలపై...
# వైసీపీ వాగుడు అర్ధరహితం

- గత వైసీపీ పాలనలోనిదే పీపీ జీవో... పేద విద్యార్థులు చదువకూడదనే వైసీపీ ఫీజుల మోతమోగిస్తూ జీవో
- సీఎం చంద్రబాబు...కొత్తగా చేసిందేమీ లేదు... ఈ విషయం వైసీపీ నాయకులకూ తెలుసు
- రాజకీయ నిరుద్యోగులు అనవసరంగా మొరుగుతూ రాద్ధాంతం
- ఆధునిక వైద్యం పేదలకు అందాలన్నదే పీఎం మోడీ, సీఎం చంద్రబాబు లక్ష్యం
- ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



మనగళం, నంద్యాల : మెడికల్ కళాశాలలపై వైసీపీ నాయకుల వాగుడు అర్ధరహితమని, కేవలం ఉనికిని కాపాడుకునేందుకు పసలేని ఆరోపణలు చేస్తున్నారని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎద్దేవా చేశారు. గత వైసీపీ పాలనలోనిదే పీపీ జీవో తీసుకొచ్చారని... పేద విద్యార్థులు చదువకూడదనే దురుద్దేశంతోనే వైసీపీ ఫీజుల మోతమోగిస్తూ జీవో తీసుకొచ్చారని అసహనం వ్యక్తం చేశారు. రాజకీయ నిరుద్యోగులు అనవసరంగా మొరుగుతూ రాద్ధాంతం చేస్తున్నారని, కొందరు రౌడీ వెదవలు సైతం మెడికల్ కళాశాలపై అడ్డదిడ్డంగా మొరుగుతుంటే ఓ డాక్టర్ గా, ఎంపీగా ప్రజలకు వాస్తవాలు చెప్పాల్చి వస్తుందని స్పష్టం చేశారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా బుధవారం ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించారు. మెడికల్ క్యాంప్ కు ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆకాశంలో సగం... అవకాశంలో సగం మహిళలు అన్న నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని, మహిళల అభివృద్ధికి పీఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద పీఠ వేస్తున్నారని గుర్తు చేశారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం... రాష్ట్రం.. దేశం... సుభిక్షంగా

2 లో..





## అమెరికా టారిఫ్‌ల ప్రభావాన్ని తట్టుకున్న
# భారత ఆర్థిక వ్యవస్థ

- పటిష్టమైన దేశీయ వినియోగం, జీఎస్టీ సంస్కరణలే కారణం

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: అమెరికా విధించిన దిగుమతి సుంకాల ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై పెద్దగా పడలేదని, దేశీయంగా ఉన్న బలమైన ఆర్థిక మూలాలు, పటిష్టమైన వినియోగం, జీఎస్టీ 2.0 సంస్కరణలే దీనికి ప్రధాన కారణమని బ్యాంక్ ఆఫ్ బరోడా తన నివేదికలో వెల్లడించింది. విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకు తెగబడినప్పటికీ, దేశీయ ఇన్వెస్టర్లు భారీగా పెట్టుబడులు పెట్టడం మార్కెట్లకు రక్షణ కవచంలా నిలిచిందని విశ్లేషకులు

2 లో..

## నిజాం పాలనలో అనేక
# దారుణాలు జరిగాయి

### సర్దార్ పటేల్ ఉక్కు సంకల్పం వల్లే హైదరాబాద్ విలీనం సాధ్యమైందని వెల్లడి



మన గళం, న్యూఢిల్లీ : హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ తొలి హెూంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అందించిన సేవలను స్మరించుకున్నారు. నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానంలో జరిగిన దారుణాలను ఆయన గుర్తుచేశారు. దశాబ్దాల పాటు గత ప్రభుత్వాలు ఈ చారిత్రక దినాన్ని విస్మరించాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే ఈ విజయాన్ని చిరస్మరణీయం చేసిందని ఆయన అన్నారు.

మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లాలో బుధవారం జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. "ఈ రోజు, సెప్టెంబర్ 17, ఒక చారిత్రకమైన రోజు. సరిగ్గా ఇదే రోజున దేశం సర్దార్ పటేల్ ఉక్కు సంకల్పాన్ని చూసింది.

2 లో..


## ప్రధాని మోదీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ నాగరాజు



మనగళం, కర్నూలు సిటీ : భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ స్ఫూర్తిదాయకమైన ప్రపంచ నాయకుడని, ఆయన నాయకత్వం లో భారత్ విశ్వగురువు స్థానానికి ఎదుగుతోందన్న ఎంపీ, ప్రధాని మోదీకీ భగవంతుడు ఆయురారోగ్యాలు అందించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## చక్కెర, ఉప్పు, నూనె వాడకం తగ్గించండి

- విశాఖలో 'స్వస్త్ నారీ' కార్యక్రమం... హాజరైన నిర్మలా సీతారామన్, చంద్రబాబు



మన గళం, విశాఖపట్నం : ఆరోగ్యవంతమైన, సంపన్నమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడమే తమ ప్రభుత్వ ధ్యేయం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ప్రజల ఆరోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు.

2 లో..

# ప్రధాని మోదీ బర్త్‌డే స్పెషల్..

### అహ్మదాబాద్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద రక్తదాన శిబిరం





మన గళం డెస్క్ : ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నగరంలోని నరేంద్ర మోదీ స్టేడియంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని గుజరాత్ హెూంమంత్రి హర్ష్ సంఘ్వీ లాంఛనంగా ప్రారంభించారు. అఖిల భారతీయ తేరాపంత్ యువక్ పరిషత్ (ఏబీటీవైపీ) తమ 61వ వ్యవస్థాపక దినోత్సవం కూడా ఇదే రోజు కావడంతో 'రక్తదాన అమృత్ మహెూత్సవ్

2 లో..

# కారణజన్ముడు నరేంద్ర మోడీ

## - మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



మనగళం, కర్నూలు సిటీ : ప్రధాని నరేంద్ర మోడీ కారణజన్ముడని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక గౌరీ గోపాల్ హాస్పిటల్ సర్కిల్ వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీజీ వెంకటేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ తన రాజకీయ చతురతతో దేశాన్ని పురోగవృద్ధి దిశలో పయనింప చేస్తున్నారన్నారు. కష్టనష్టాలతో కొట్టిమిట్టాడుతున్న భారతదేశ ఆర్థిక వ్యవస్థను సరిదిద్ది ప్రపంచంలోనే నాలుగో స్థానానికి చేరుకునేలా కృషి చేశారని ఆయన కొనియాడారు. ఒకప్పుడు అగ్రరాజ్యం అమెరికా ఏమి చెప్పినా ఎదురు చెప్పేవారు లేకుండా తల ఊపే పరిస్థితి ఉండేదని, కానీ భారత ప్రధానిగా నరేంద్ర మోడీ పగ్గా లు చేపట్టిన తర్వాత ఆ రోజులు పోయి స్వశక్తితో ఎవరినైనా ఎదిరించ గలిగే స్థాయికి భారతదేశం ఎదిగిందని టీజీ అన్నారు. కరోనా కష్టకాలంలో దేశాన్ని అంతటిని ఒక తాటిపైకి తీసుకొచ్చి ఆ మహమ్మారి నుంచి భారతదేశాన్ని కాక ప్రపంచాన్ని అంతటినీ కాపాడిన వ్యక్తి మోడీ యేననీ అన్నారు. ప్రపంచ దేశాలన్నీ కరోనా మహమ్మారిని ఎదుర్కోవడానికి తలకిందులు అవుతుండగా మన దేశంలోనే వ్యాక్సిన్ తయారు చేయించి దానిని తొలిసారిగా తన మీదనే ప్రయోగించుకున్న అత్యంత ధైర్యవంతుడు ప్రధాని మోదీ అని ఆయన కొనియా డారు. దేశ హితం కోసం జన్మించిన కారణజన్ముడైన మోడీ 125 సంవత్స రాల పాటు సంపూర్ణ ఆరోగ్యంతో జీవించి దేశానికి దశ దిశ నిర్దేశం చేయాలని టీజీ వెంకటేష్ కోరారు. అలాగే ఆయన వంద సంవత్సరాల దాకా రిటైర్మెంట్ గురించి కూడా ఆలోచించకూడదని అన్నారు. నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని పార్టీ ఆధ్వర్యంలో సమాజానికి ఉపయోగపడే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రక్తదాన శిబిరం సందర్భంగా రక్తదానం చేసిన దాతలందర్నీ టీజీ వెంకటేష్ అభినందించారు. ఈ శిబిరంలోనే డాక్టర్ కొట్టే చెన్నయ్య రచించిన జాతీయ స్థాయిలో పద్మ అవార్డులు అందుకున్న వారి చరిత్రను తెలియజేస్తూ అనంత పద్మ కుసుమాలు అన్న పుస్తకాన్ని టీజీ వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు పోలంకి రామస్వామి, మాధవిలత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవంలో పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్



మన గళం, హైదరాబాద్ : సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సైనిక అమరవీరుల స్తూపానికి, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం

2 లో..

### అమెరికా టారిఫ్‌ల ప్రభావాన్ని

## తట్టుకున్న భారత ఆర్థిక వ్యవస్థ

పేర్కొంటున్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా బుధవారం విడుదల చేసిన నివేదిక ప్రకారం, జీఎస్టీలో చేపట్టిన సంస్కరణలు, ఆర్బీఐ ముందుగానే వడ్డీ రేట్లను తగ్గించడం వంటి చర్యలు భారత ఈక్విటీ మార్కెట్ వృద్ధికి దోహదపడ్డాయి. ఈ కారణాల వల్లే విదేశీ ఒడిదొడుకుల నుంచి మార్కెట్లు తట్టుకోగలిగాయని నివేదిక స్పష్టం చేసింది. అమెరికా టారిఫ్‌లు విధించినప్పటికీ, 2025 సంవత్సరంలో సెన్సెక్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ 66.5 బిలియన్ డాలర్ల మేర పెరగడం గమనార్హం. మార్కెట్లు ఇప్పటికే టారిఫ్‌ల అనిశ్చితిని అధిగమించి, దేశ ఆర్థిక వ్యవస్థ బలంపై దృష్టి సారించాయని నివేదిక తెలిపింది. ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ మధ్య కాలంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌లను ప్రకటించినప్పుడు, అమెరికా మార్కెట్లు డౌజోన్స్, ఎస్ అండ్ పీ 500 సూచీలు 6.1 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువను కోల్పోయాయి. కానీ, అదే సమయంలో భారత్, హాంగ్‌కాంగ్, బ్రెజిల్, చైనా వంటి దేశాలు సానుకూల రాబడులను నమోదు చేశాయి. జెఫరీస్ గ్లోబల్ హెడ్ ఆఫ్ ఈక్విటీ స్ట్రాటజీ క్రిస్టోఫర్ వుడ్ కూడా ఇదే విషయాన్ని బలపరిచారు. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు) భారీగా అమ్మకాలు జరుపుతున్నప్పటికీ, దేశీయ మ్యూచువల్ ఫండ్ల నుంచి వస్తున్న పెట్టుబడుల ప్రవాహం వల్లే ఈ ఏడాది భారత మార్కెట్లు 20-30 శాతం పతనం కాకుండా నిలబడ్డాయని ఆయన అన్నారు. గత 25 నెలలుగా దేశీయ ఇన్వెస్టర్ల నుంచి నికరంగా పెట్టుబడులు వస్తూనే ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లోనే వారు ఈక్విటీలలో 37.6 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే, 2025 మధ్యలో స్టాక్ మార్కెట్లు తిరిగి పుంజుకున్నాయి. టారిఫ్‌లపై 90 రోజుల విరామం, చైనాతో వాణిజ్య యుద్ధానికి తాత్కాలిక విరామం, యూకే, జపాన్ వంటి దేశాలతో అమెరికా ఒప్పందాలు చేసుకోవడం ఇందుకు దోహదపడ్డాయి. అయినప్పటికీ, భారత మార్కెట్ల స్థిరత్వానికి మాత్రం దేశీయ బలమే ప్రధాన కారణంగా నిలుస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## నిజాం పాలనలో అనేక దారుణాలు జరిగాయి



భారత సైన్యం హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కల్పించి, భారతదేశ గౌరవాన్ని పునఃస్థాపించింది" అని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ విమోచన దినం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. "భారతమాత గౌరవం, ప్రతిష్ఠల కంటే ఏదీ గొప్పది కాదు" అని మోదీ వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వాల తీరును పరోక్షంగా విమర్శిస్తూ, "దశాబ్దాలు గడిచిపోయినా ఈ చారిత్రక విజయాన్ని ఎవరూ పెద్దగా జరుపుకోలేదు. కానీ మా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చిరస్మరణీయం చేసింది. మేము ఈ రోజును 'హైదరాబాద్ విమోచన దినం'గా జరపడం ప్రారంభించాం. ఈ రోజు హైదరాబాద్‌లో ఈ వేడుకను ఎంతో గర్వంగా జరుపుకుంటున్నారు" అని తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న నాటి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలలో జాతీయ జెండాను ఎగురవేస్తారు.

## ప్రధాని మోదీ బర్త్‌డే స్పెషల్..

2.0' పేరుతో ఈ భారీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా హర్ష్ సంఘ్వీ మాట్లాడుతూ.. 'సేవే పరమావధి' అనే ప్రధాని మోదీ ఆశయం స్ఫూర్తితో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం కేవలం ప్రాణాలను కాపాడటమే కాకుండా, సమాజంలో ఐక్యతను పెంపొందించి ఆరోగ్యకరమైన దేశ నిర్మాణానికి దోహదపడుతుందని ఆయన అన్నారు. సాధారణంగా నాయకుల పుట్టినరోజులను వేడుకలతో జరుపుకుంటారని, కానీ మోదీ పాలనలో ఆ రోజును లక్షలాది మంది ముఖాల్లో చిరునవ్వులు పూయించే సేవా దినంగా మార్చారని సంఘ్వీ ప్రశంసించారు. ఇంత భారీ స్థాయిలో శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను, రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వేలాది మంది దాతలను ఆయన అభినందించారు. ఈ రక్తదాన కార్యక్రమం కేవలం అహ్మదాబాద్‌కే పరిమితం కాలేదని, ప్రపంచవ్యాప్తంగా 75 దేశాల్లో 7,500కు పైగా శిబిరాలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రపంచ స్థాయి ఉద్యమం ద్వారా మొత్తం 3 లక్షల యూనిట్ల రక్తాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్యక్రమం అనంతరం మంత్రి హర్ష్ సంఘ్వీ స్టేడియంలోని శిబిరాన్ని సందర్శించి, రక్తదాతలతో, నిర్వాహకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏబీటీవైపీకి చెందిన సీనియర్ ప్రతినిధులు, వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### తెలంగాణ విమోచన దినోత్సవంలో పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్

స్వీకరించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగిస్తూ, నిజాం పాలనలో రజాకార్ల దుశ్చర్యలకు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేసిన చారిత్రాత్మక సందర్భానికి సెప్టెంబర్ 17వ తేదీ ఒక గుర్తుగా నిలుస్తుందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క సమర్థ నాయకత్వం కారణంగానే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని ఆయన గుర్తుచేశారు. నిజాం పాలనలో రజాకార్లు పాల్పడిన అకృత్యాలు అసంఖ్యాకమని, వారి ఆగడాలతో విసిగిపోయిన ప్రజలు తిరుగుబాటు చేశారని ఆయన పేర్కొన్నారు. భారత ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ పోలో' దేశ చరిత్రలో ఒక గొప్ప అధ్యాయమని, ఆనాడు నిజాం రాజు ఓటమిని అంగీకరించి సర్దార్ పటేల్ ముందు తలవంచారని ఆయన గుర్తు చేశారు. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సమయంలో అనేక రాజ్యాలు ఉండటం వల్ల దేశ సమైక్యతకు ఆటంకం ఏర్పడిందని రాజ్‌నాథ్ అభిప్రాయపడ్డారు. అయితే, అఖండ భారత్ నినాదంతో సర్దార్ పటేల్ ముందుకు సాగి సంస్థానాలను విలీనం చేశారని ఆయన కొనియాడారు.

## మెడికల్ కళాశాలలపై... వైసీపీ వాగుడు అర్థరహితం



ఉంటుందని, మహిళా చైతన్యంతోనే దేశం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని నమ్మిన నేతలు పీఎం మోడీ, సీఎం చంద్రబాబు అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. ఉమ్మడి ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు మెడికల్ కళాశాలలపై అవాస్తవ ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాలలకు కేంద్ర ప్రభుత్వం రూ. 8,500 వేల కోట్లు మంజూరు చేసిందని, గత వైసీపీ జగన్ పాలనలో కేవలం రూ. 1,400 వందల కోట్లు మాత్రమే ఖర్చు చేసి అన్ని పనులు అసంపూర్తిగా మిగిలించిందని ఆరోపించారు. మెడికల్ కళాశాలను పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వ జీవో ప్రకారంమే ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో మెడికల్ కళాశాలల పూర్తికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ విషయం వైసీపీ నేతలకు సైతం తెలుసని, కేవలం ఓర్వలేకనే రాద్ధాతం చేస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధ్వజమెత్తారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యానికి కూడా వైసీపీ నాయకులకు తేడా తెలియదు. రాష్ట్రంలో 5 మెడికల్ కళాశాలలు పూర్తి చేసేందుకు వైసీపీ కీ ఇదేళ్ళు పట్టింది. అవి కూడా అసంపూర్తిగానే వదిలేసి వెళ్లి పోయారు. మెడికల్ కళాశాలలు త్వరగా పూర్తి చేసి పేద విద్యార్థుల వైద్య విద్య, పేద రోగులకు అత్యాధునిక వైద్యం అందించేందుకే సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

**- మాజీ ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్ రెడ్డీ.... వాస్తవాలు మాట్లాడితే బాగుంటుంది ?**

రెండు రోజుల క్రితం నంద్యాల వైసీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్ రెడ్డి నంద్యాల మెడికల్ కళాశాల గురించి మాట్లాడిని తీరుపై నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యేగా రవిచంద్రకిశోర్ రెడ్డి... వాస్తవాలు మాట్లాడింటే బాగుండేదని ఎద్దేవా చేసిన బైరెడ్డి శబరి అసలు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎక్కడ అని ప్రశ్నించారు. మరొక వైసీపీ రౌడీ వెధవ మీ జోబుల్లోంచి ఇచ్చారా, ఎవడబ్బ సొమ్ము మెడికల్ కళాశాలలకు ఇచ్చారని నోటికోచ్చినట్లు మాట్లాడడంపై బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రూ. 8,500 కోట్లు 17 మెడికల్ కళాశాలలకు ఇస్తే పనులు చేయకుండా మళ్ళీ మీరే నోరుపారేసుకోవడం ఏంటని నిలదీశారు. అర్థం... పర్థం లేని వాగుడు ఏ మాత్రం సమంజసం కాదని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే ప్రతిఒక్కరూ హర్షిస్తారని సూచించారు. అసలు నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల అని ఎందుకు వచ్చింది రవి... మీ తప్పుడు నిర్ణయాలపై ఇక్కడి రైతులు హైకోర్టుకు వెళ్తే... ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం అంటే కుదరదు అని కోర్టుకు ప్రభుత్వ మెడికల్ కళాశాల అని చెప్పి అనుమతి తెచ్చుకున్న విషయం అందరికీ తెలుసన్నారు. 2023 లో 108 జీవో లో ఏముందో వైసీపీ నాయకులు ప్రజలకు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పేద విద్యార్థులు ఫీజు చెల్లించే పరిస్థితి ఈ 108 జీవో లో ఉందా అని ఎంపీ బైరెడ్డి శబరి ప్రశ్నించారు. క్యాటగిరి బీ.సీలో రూ. 65 లక్షలు, కోటి రూపాయలు ఎందుకు నిర్ణయించారని నిలదీవారు. ఈ స్థాయితో పేద విద్యార్థులు ఫీజులు చెల్లించి వైద్య విద్య నేర్చుకోగలరా... తమ నిజాయితీని నిరూపించుకునేందుకు వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు వాస్తవాలు తెలయకుంటే... తెలుసుకుని మాట్లాడాలని, అనవసరంగా మొరగొద్దని మరోమారు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచించారు. రాష్ట్రంలో సుపరిపాలన ఉందని, ఇటీవల అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సభ సూపర్ గా విజయవంతం కావడం ఇందుకు నిదర్శనం అని ఎంపీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఎండీ ఫిరోజ్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, కౌన్సిలర్ శ్యాం సుందర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## చక్కెర, ఉప్పు, నూనె వాడకం తగ్గించండి



బుధవారం విశాఖపట్నంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి 'స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. అనంతరం జరిగిన సభలో చంద్రబాబు ప్రసంగించారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం, తద్వారా రాష్ట్రం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. "మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించుకోవాలి" అని ఆయన ప్రజలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'స్వస్త్ నారీ-సశక్త్ పరివార్' కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా 13,944 హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. "ఈ రోజు నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజుల పాటు ఈ వైద్య శిబిరాలు కొనసాగుతాయి. హైబీపీ, షుగర్, ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్లతో పాటు టీబీ వంటి వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తారు" అని ఆయన వివరించారు. గైనకాలజీ, ఈఎన్‌టీ, కళ్లు, డెర్మటాలజీ, సైకియాట్రీ వంటి స్పెషలిస్ట్ వైద్యుల సేవలు ఈ క్యాంపుల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ప్రజారోగ్య పరిరక్షణ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఈ ఏడాది ఆరోగ్య రంగం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.19,264 కోట్లు ఖర్చు చేస్తోంది. వైద్య ఖర్చులు పెరిగిపోయిన ఈ రోజుల్లో, పేదలకు అండగా నిలిచేందుకు యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను తీసుకొచ్చాం" అని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.2.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తున్నట్లు ప్రకటించారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడే పేదల కోసం ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు అయ్యే చికిత్స ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో 'ప్రాజెక్ట్ సంజీవని' ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

**- మహిళాభ్యున్నతే లక్ష్యం**

మహిళల సంక్షేమానికి, ఆర్థిక సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "తల్లికి వందనం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకాలను అమలు చేస్తున్నాం. డ్వాక్రా, మెప్మా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చాం" అని ఆయన పేర్కొన్నారు. డ్వాక్రా మహిళల పొదుపు రూ.20 వేల కోట్లు దాటిందని, వారి రుణాల చెల్లింపులో క్రమశిక్షణ అద్భుతమని ప్రశంసించారు. లక్ష మంది మహిళలను లక్షాధికారులుగా చేయడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పిస్తే, ప్రధాని మోదీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని గుర్తుచేశారు.

## భవిష్యత్‌లో బీసీ స్టడీ సర్కిళ్లు బలోపేతం

**- నిరుద్యోగులకు ఉచిత శిక్షణ**

**- నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారు**

**- మంత్రి సవిత**



మన గళం, అమరావతి : బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా బీసీ అభ్యర్థులకు డీఎస్సీ అభ్యర్థులకు శిక్షణ ఇచ్చామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారు. బుధవారం నాడు మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. 1674 మందికి బీసీ స్టడీ సర్కిళ్లలో ఆఫ్ లైన్‌లో, 4770 మందికి ఆన్ లైన్ ద్వారా శిక్షణ ఇచ్చామని తెలిపారు. మొత్తం 6470 మందికి బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇచ్చామన్నారు. డీఎస్సీలో 246 మంది అభ్యర్థులు డీఎస్సీ ద్వారా టీచర్లుగా ఎంపికయ్యారన్నారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్ సర్వీసెస్, గ్రూప్స్, ఆర్ఆర్బీకి ఉచిత కోచింగ్ ఇచ్చామని చెప్పారు. భవిష్యత్తులో బీసీ స్టడీ సర్కిళ్లు బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. నిరుద్యోగులకు ఉచిత శిక్షణతో ఉద్యోగాలు వచ్చేలా చేసినందుకు బీసీ సంక్షేమ శాఖకు స్కోచ్ అవార్డు వచ్చిందన్నారు. ఈనెల 20న బీసీ వెల్ఫేర్ శాఖ అధికారులు అవార్డు తీసుకోబోతున్నారన్నారు. జాతీయ స్థాయిలో స్కోచ్ అవార్డు రావడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారని మంత్రి వెల్లడించారు. 'నా పేరుతో మార్ఫింగ్ పెట్టి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నేతల చీప్ ట్రిక్స్‌ను చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. నాపై సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై పోలీసులకు ఫిర్యాదు చేశా. వైసీపీ నేతలు చీప్‌గా వ్యవహరించడాన్ని ఆపాలి. పీపీ విధానంలో ప్రభుత్వం నిర్మిస్తుంటే... ప్రైవేటుపరం అంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. మెడికల్ కళాశాలలపై చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. తిరుమలలో దర్శనాల పేరిట వైసీపీ నేత రోజా అక్రమంగా దందాలన్నీ చర్చించేందుకు సిద్ధం. ఐదేళ్లపాటు వైసీపీ నేత రోజా చేసిన అవినీతి అక్రమాలపై చర్చకు సిద్ధం. ఈ సారైనా పులివెందుల ఎమ్మెల్యే అసెంబ్లీకి రావాలి. వైసీపీ నేతలంతా కలసి పులివెందుల ఎమ్మెల్యేని అసెంబ్లీకి పంపాలి. పులివెందుల ఎమ్మెల్యే అసెంబ్లీకి వస్తే మాట్లాడేందుకు మైక్ ఇస్తాం. ఏ అంశంపైనా సరే అసెంబ్లీలో చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. యూరియా, మెడికల్ కళాశాలలు, వివేకా గొడ్డలి వేటుపై చర్చించేందుకు మేము సిద్ధం. సూపర్ సిక్స్ అమలు చేసి సూపర్ హిట్ చేశాం. మళ్లీ అమరావతి రాజధాని అంటూ మోసం చేసేందుకు వైసీపీ వారు డ్రామా ఆడుతున్నారు. తిరుపతిలో పదేళ్లుగా విగ్రహం అక్కడే ఉందని తెలిసినా వైసీపీ వాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారు' అంటూ మంత్రి సవిత ఫైర్ అయ్యారు.

మా కలం.. మీ గళం..
మనగళం
దిన పత్రిక

## మంత్రి అచ్చెన్నాయుడుని కలిసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లాలో యూరియా కొరత రాకుండా అవసరమైన మేరకు అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడిని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కోరారు. విజయవాడలోని మంత్రి కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడిని ఎంపీ కలిశారు. ఈ సందర్భంగా యూరియా సరఫరా పై చర్చించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ జిల్లాలోని రైతులు యూరియా పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా కొరత రానీయకుండా చూస్తామని తెలిపారు..

## వినోద వసతుల అభివృద్ధికి చర్యలు

– నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



మనగళం, కర్నూలు సిటీ : నగరంలోని ప్రజలకు మెరుగైన వినోద సౌకర్యాలు, ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. బుధవారం ఆయన జొహరపురం రోడ్డులోని ఇండోర్ స్టేడియం, టెన్నిస్ కోర్టు, సి అండ్ డి వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్, అక్కడి మున్సిపల్ పార్క్‌ను పరిశీలించారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు ఇండోర్ స్టేడియం చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఉదయం పూట వ్యాయామం, వినోదం కోసం వచ్చే ప్రజలు సౌకర్యంగా ఉపయోగించుకునేలా శుభ్రత పనులు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే, నగరంలో పెరుగుతున్న నిర్మాణ వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించి పర్యావరణానికి భారం కాకుండా చూసుకోవాలని తెలిపారు. పార్కులను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడమే కాకుండా, పిల్లలు, మహిళలు, వృద్ధులు అందరూ సౌకర్యవంతంగా వినియోగించుకునేలా మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, డిఈఈ నరేష్, ఏఈ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు ప్రెస్ క్లబ్ కార్యాలయానికి ... కుర్చీలు విరాళం



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగరంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయానికి సీనియర్ పాత్రికేయులు లక్ష్మీనారాయణ బుధవారం కుర్చీలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాత లక్ష్మీ నారాయణకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా అభినందనలు తెలిపారు. అనంతరం పాత్రికేయులు, న్యాయవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎంతోమంది పాత్రికేయులు ప్రెస్ క్లబ్ కోసం పోరాటాలు చేశారని, ఫలితం లేకపోవడంతో నిరాశలో ఉండిపోయారని గుర్తు చేశారు. సీనియర్ పాత్రికేయులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా అధికారుల వెంటపడి ఏ క్యాంప్ క్వార్టర్స్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, విలేకరుల పోరాటాలకు ఇన్నేళ్లకు న్యాయం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. అయితే ప్రెస్ క్లబ్ కు కావాల్సిన సౌకార్యాలు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రెస్ క్లబ్ కార్యాలయానికి వసతుల కొరత ఉందని, దాతృత్వం కలిగిన వారు ముందుకు వచ్చి సాయం అందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా నా వంతుగా ప్రెస్ క్లబ్ కు 12 కుర్చీలు అందజేశానని, ప్రతి ఒక్కరూ చేయూత ఇవ్వాలని ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్ కరణ్, పాత్రికేయులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి, వేరుశనగ, ఉల్లి దిగుబడులను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

మనగళం, కర్నూలు సిటీ : పత్తి, వేరుశనగ, ఉల్లి దిగుబడులను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శికి ఏఐకేఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నాయకులు హనుమంతు మాట్లాడుతూ ఎమ్మిగనూరు, ఆదోని, మంత్రాలయం, పత్తికొండ, కోడుమూరు ప్రాంతాలలో పత్తి, వేరుశనగ, ఉల్లి పంటలు ఎక్కువగా సాగు చేస్తారన్నారు. ఈ దిగుబడులకు ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్లా, నాయకులు రాఘవ రెడ్డి, బడిషావలి తదితరులు పాల్గొన్నారు.



## మోక్షసాధనకు జ్ఞానసముపార్జనయే మార్గం



మనగళం, కర్నూలు సిటీ : మోక్షసాధనకు జ్ఞాన సముపార్జనకు మించిన మార్గం లేదని, ఆ మార్గాన్ని చూపుటకే భగవంతుని అంశతో సద్గురువుల జననం జరుగుతుందని, అటువంటి సద్గురువులలో విద్యాప్రకాశానందస్వామి ఒకరని ధార్మిక ప్రవచకులు ధమాం జగదీశ్ అన్నారు. బుధవారం ఇందిరా ఏకాదశి సందర్భంగా సంపూర్ణ భగవద్గీత పారాయణానంతరం వారు భగవద్గీతపై ధార్మిక ప్రవచనం చేశారు. ఈ కార్యక్రమంలో గీతాప్రచార ధామం వ్యవస్థాపక అధ్యక్షులు గీతారత్న డి. వి. రమణ, కార్యదర్శి ఇల్లూరి వెంకటరమణ, సింహాద్రి రమేశ్, జగన్, విష్ణుసహస్రనామ సంఘం అధ్యక్షులు మల్లెల పుల్లారెడ్డి, మహాబలేశ్, శ్రీ వేంకటేశ్వర సంగీతనృత్య అకాడమీ వ్యవస్థాపకులు బి. నాగమల్లేశ్వరమ్మ, ధార్మిక ప్రవచకులు గరుడాద్రి వనజ కుమారి, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాత బకాయిలు వెంటనే చెల్లించాలి

మనగళం, కర్నూలు సిటీ : ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావలసిన పాత బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని ఏపీ ప్రైమరీ టీచర్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏజీఎస్ గణపతి రావు, ప్రకాష్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసి వారు పీఆర్సీ, డీఏ, ఏరియర్స్, ఈఎన్ఎస్ ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం దసరాకు పండుగకు రెండు డీఏలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సరెండర్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ కి అప్లై చేసుకొని దాదాపు మూడు సంవత్సరాలు అవుతుందని, ఇంత వరకూ చెల్లింపు జరగ లేదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే "మెరుగైన పీఆర్సీతో పాటు పాత బకాయిలు కూడా చెల్లిస్తాం" అని హామీ ఇచ్చినా, ఇప్పటి వరకు ఈ దిశగా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## కోనేరు రంగారావు సిఫారసులను అమలు చేయాలి




మనగళం, కర్నూలు సిటీ : కోనేరు రంగారావు భూ సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ రామచంద్ర అధ్యక్షతన జరిగిన ధర్నాను ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మునియప్ప మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేస్తూ వాటిని ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించి దళిత, గిరిజనులకు ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. భూమిలేని, ఉండడానికి కనీస స్థలం లేని దళితులకు ఈ యొక్క నిధులు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసేదన్నారు. అయితే గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి సర్కార్ సైతం ఇంతవరకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల గురించి మాట్లాడకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో వెనుకబడ్డ దళితులకు సర్వే చేసి కోనేరు రంగారావు భూ సిఫారసులని అమలు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దళిత గిరిజనుల వ్యతిరేకతను చవిచూస్తారని హెచ్చరించారు. గత నాలుగు సంవత్సరముల నుంచి కూడా ఎన్ ఎస్ ఎఫ్ డి సి స్కీము కు సంబంధించిన నిధులను విడుదల చేయడంలో కేంద్ర ప్రభుత్వం దళితులపై ఉన్న కపట ప్రేమని ఈ సందర్భంగా గుర్తొస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే దళితులకు జనాభా దామాషా ప్రకారం రావలసిన నిధులు విడుదల చేసి వారి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీహెచ్ పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కుమార్ రాజా, కోశాధికారి సి.కుమార్, అశోక్, జిల్లా ఉపాధ్యక్షురాలు విజయ, ఈశ్వర్ , అంజి, పురుషోత్తం, ఏసన్న, ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగరంలో కొండారెడ్డినగర్ నెంబర్ మూడు అంగన్ వాడీ కేంద్రంలో బుధవారం విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకుడు వేల్పులగోపాల్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ జయశ్రీ శాంతి, అంగన్వాడీ టీర్లు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు మనోహరి, సీతక్క, నాగేశ్వరరావు, మాలతి, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, ఉమామహేశ్వరప్ప, కోటియాదవ్, మంజునాథ్, వెంకట, హరి తదితర పాల్గొన్నారు.

## హక్కుల సాధనే లక్ష్యంగా ఉద్యమించాలి



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు న్యూ సిటీ ముదవ నగర మహాసభ మంగళవారం కార్మిక కర్షక భవన్ లో జరిగింది. మొదట అఖిలభారత మహిళా సంఘం జెండాను మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు పి. నిర్మల ఆవిష్కరించారు. అనంతరం జె.కిరణ్మయి.యస్. శ్యామల అధ్యక్షతన నిర్వహించిన నగర మహాసభలో నిర్మలతోపాటు జిల్లా కార్యదర్శి ఎన్. అలివేలమ్మ మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో ప్రగతి సాధించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందాయని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్లో మహిళను వివస్త్ర చేసి నగ్నంగా ఊరేగిస్తూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నా ప్రభుత్వం వారిపై ఎటువంటి చర్యలు తీసుకున్న పాపాన పోలేదని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించినప్పటికీ కొన్ని బస్సులలో మాత్రం అమలు మూలంగా ఇబ్బందులు తప్పడం లేదన్నారు. 18 సంవత్సరాల నిండిన మహిళలందరికీ నెలకు రూ.1,500 ఇస్తామని ఇచ్చిన హామీని ఇంతవరకు అమలు చేయలేదన్నారు. హక్కుల సాధనే లక్ష్యంగా మహిళలు ఐకమత్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. నగర కార్యదర్శి కే. అరుణ గత మూడు సంవత్సరాల కాలంలో చేసిన పోరాటాలను వివరించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నిరంతరం పని చేస్తుందని తెలిపారు. అనంతరం అఖిల భారత మహిళా సంఘం న్యూ సిటీ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా యం.కుమారి, ఎస్ శ్యామలమ్మ, గౌరవ అధ్యక్షులుగా ఈయల్ యస్ రత్నమ్మ ఉపాధ్యక్షులుగా జీ ధనలక్ష్మి, పిఎస్ సుజాత, లక్ష్మీదేవి సావిత్రమ్మ ఉమాదేవి బాల లక్ష్మీ షేకూన్బీ, సహాయ కార్యదర్శులుగా నాగేశ్వరి, కిరణ్మయి, పర్వీన్, షబానా, లతతోపాటు మరో 15 మందితో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మహిళల స్వేచ్ఛ కోసం పోరాడిన పెరియార్ రామస్వామి



మనగళం, కర్నూలు సిటీ : మహిళల స్వేచ్ఛ, హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఉద్యమకారుడు పెరియార్ రామస్వామి అని ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి అన్నారు. కర్నూలు నందలి మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సమావేశంలో పెరియార్ రామస్వామి 146 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నంది విజయలక్ష్మీ మాట్లాడుతూ పెరియార్ రామస్వామి భార్య నాగమ్మాయి, సోదరి బాలంబల్ లు సారా ఉద్యమంలో ముందుండి పోరాడారని గుర్తు చేశారు. మహిళలను కూడా ఉద్యమంలో భాగస్వామ్యం చేస్తూ పెరియార్ ప్రోత్సహించే వారన్నారు. మహిళా ఐక్య వేదిక మహిళలందరూ పెరియార్ ఆలోచన విధానముతో ముందుకు వెళుతున్నట్లు ఆమె తెలిపారు. మహిళా ఐక్య వేదిక మరింత ఉత్సాహంగా ప్రజలతో మమేకమై వారి సమస్యలపై గళం విప్పాలని ఆమె అన్నారు. అనంతరం కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాలలో ఉన్నటువంటి మహిళా ఐక్య వేదిక అన్ని కమిటీలను రద్దు చేయడం జరిగింది. త్వరలోనే నూతన కమిటీలను ఏర్పాటు చేసి మహిళా ఐక్య వేదిక ను బలోపేతం చేసి ప్రజా పోరాటాలకు సిద్ధం కానున్నట్లు ఆమె ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక ఉమ్మడి జిల్లాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సేవా..తత్పరుడు

- మధ్యతరగతి కుటుంబాన..జన్మించాడు
- వ్యాపార నేపథ్యమున్న ఇంట పెరిగాడు
- ఆర్థిక వెతలు..బా(వే)ధించాయి
- అయినా నిరాశ పడలేదు, నిస్పృహ చెందనూ లేదు
- ఉన్నత విద్యలను అభ్యసించాడు
- న్యాయవాదిగ..ఎదిగాడు
- బాల్యం నుంచి తనలో స్వతహాగా..సేవా దృక్పథమన్నది మెండు
- ఏళ్ల తరబడి సామాజిక సేవలో తరిస్తోన్న....మానవతావాది
- సత్వర న్యాయం కక్షిదారులకు అందించగలిగే వారే నిజమైన న్యాయవాదులంటోన్న...సత్యవాది
- లక్ష్యసాధకులై,సమాజ సేవకుపక్రమించాలని యువతకు సూచిస్తున్న..దిశా నిర్దేశకుడు
- ఆర్థిక స్వావలంబన సాధిస్తేనే జీవన వికాసం సిద్ధిస్తుందని మహిళలకు సూచిస్తున్న...మహిళాభ్యుదయవాది
- అవసరార్థులకు నిరంతరం అందుబాటులో ఉండే...అభయప్రదాత
- సమాజ సేవలో నిరంతరం ముందుకు సాగడమే తన జీవితాశయమంటోన్న సమాజహితైషి

...నిగర్వి, నిరాడంబరుడు,స్నేహశీలి,న్యాయవాది ఓ.మహేష్ బాబు జీవిత విజయ..ప్రస్థానమిది...

(యస్.వి.నందకిషోర్,సీనియర్ జర్నలిస్ట్
మొబైల్ నెంబర్ : 80087 88416)


... వృత్తి... న్యాయవాది.... ప్రవృత్తి.... సమాజ సేవ...






















(మన గళం,కర్నూలు సిటి) : ”...అందరూ బాగుండాలి,అందులో..నేనుండాలి,కష్టమైనా,మరెంతటి నష్టమే ఎదురైనా..సేవా కార్యక్రమాలను నిరవధికంగా నిర్వర్తిస్తూ ముందుకు సాగాలి,తద్వారా...తనను చూసి, ఇంకొందరు యువత సమాజ సేవకుపక్రమించాలి, బతుకుబండిని లాగే క్రమంలో ముళ్లుంటాయ్, రాళ్లూ..ఉంటాయి. అయితే..సభ్య సమాజాన..మన ప్రవర్తన, మన వ్యవహారశైలి..సరైన తీరుగ ఉంటే..అదే ముళ్ల బాట..పూలపాన్పుగ మారుతుంది. అయితే...అందుకు మొక్కవోని ఓర్పుండాలి, అంతులేని సహనముండాలి,అదే స్థాయిలో...మనలో..నేర్పూ...ఉండాలి. ఆ లక్షణాలుంటే...దేన్నయినా సాధించవచ్చని, మనిషన్న వాడు..మరే..స్థాయికైనా చేరవచ్చని...ముచ్చటగా మూడు పదుల వయస్సైనా నిండక మునుపే...నిరూపించారాయన. చిన్ననాటి నుంచి ఆర్థిక వెతలను తాను స్వయానా అనుభవించిన నేపథ్యమాయనది. ఓ వైపు ఆర్థిక ఇబ్బందులు, మరో వైపు తనవారనుకున్న వారి నుంచి సరైన సహకారం లభించకపోగా, సూటి,పోటి మాటలను సైతం చవిచూసినా..తాను...నిరాశపడలేదు, నిస్పృహ చెందనూ లేదు. ఆటు,పోట్లను భరిస్తూనే..అవరోధాలను..ఒక్కొక్కటిగా అధిగమించాడు. తానెక్కడైతే అవమానాల పాలయ్యాడో,అక్కడే..అభినందనలను అందుకునే...స్థాయిని...చేరాడు...కర్నూలు నగరానికి చెందిన యువ న్యాయవాది ఓ.మహేష్ బాబు...జీవిత నేపథ్యంలోని పలు విశేషాల సమాహారం..మన గళం...పాఠకుల...కోసం...“

స్వగతం :

పూర్తి పేరు : ఓర్సు మహేష్ బాబు

తల్లి,దండ్రులు : ఓ.వెంకట లక్ష్మి,ఓ.శివశంకర్ దంపతులు

స్వస్థలం : రామలింగేశ్వర నగర్, కర్నూలు

పుట్టిన తేదీ : 10.09.1992

కుటుంబ నేపథ్యం : వారిది మధ్యతరగతి కుటుంబం. తాత పోలీసు శాఖలో పని చేసేవారు. తన తండ్రి బి.ఏ.ఎల్.ఎల్.బి. చేసి, న్యాయవాదిగా పని చేసేవారు. అంతే కాకుండా గ్రానైట్ వ్యాపారం సైతం చేసేవారు. తన తల్లి కుటుంబ కార్యకలాపాల నిర్వర్తణలో తన తండ్రికి తగిన సహాయ,సహకారాలను అందజేసేవారు. వారు తమ తల్లి,దండ్రులకు మొత్తం ముగ్గురు సంతానంలో తాను చివరివాడిగా జన్మంచారు.

కుటుంబం : వారికి మే 8,2015లో వివాహమైంది. తన జీవిత సహధర్మచారిణి పేరు డి.భారతి, తాను యం.ఏ.కోర్సు చదివి, కుటుంబ కార్యకలాపాల్లో తన భర్తకు చేదోడు,వాదోడుగా ఉంటున్నారు. ఆ దంపతులకు ఇద్దరు సంతానం. ఇద్దరూ అబ్బాయిలే. వారి పెద్దబ్బాయి పేరు అద్రోహన్, తాను 3వ తరగతి చదువుతుండగా, వారి చిన్నబ్బాయి పేరు జస్విక్, తాను 1వ తరగతి చదువుతున్నాడు.

విద్యాభ్యాసం : తాను పదో తరగతి దాకా కర్నూలు నగరంలోని

5

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## పశువులకు గాలికుంటు టీకాలు తప్పక వేయించుకోవాలి... ఏడి మారుతి




మన గళం అవుకు : పాడి పశువులు కలిగిన రైతులు పాడిపశువులకు గాలికొంటు వ్యాధి శోకకుండా నివారణ టీకాలు తప్పక వేయించుకోవాలని ఏడి మారుతి సకారం బుధవారం అన్నారు. అవుకు మండలంలోని సంఘటన గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఉగ్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఎఫ్ఎండిసిపి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పశువుల కు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, సంఘ పట్నం పాడి పశువులు కలిగిన రైతులు పాల్గొన్నారు.

## ఈ నెల 24 న అవుకు లో మెగా క్యాంప్.




మన గళం అవుకు : నంద్యాల జిల్లా అవుకు పట్టణంలోని సామాజిక ఆసుపత్రిలో ఈనెల 24వ తేదీన మెగా క్యాంపు నిర్వహిస్తున్నట్లు సూపర్డెంట్ డాక్టర్ అభినయ్ బుధవారం తెలిపారు .అంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 24వ తేదీన అవుకు పట్టణంలోని సామాజిక ఆసుపత్రిలో నిర్వహిస్తున్నట్లు , అన్ని రకాల జబ్బులకు పదిమంది స్పెషలిస్ట్ డాక్టర్లు ఈ ప్రోగ్రాం లో పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందులో ప్రధానంగా మహిళలకు ఆరోగ్యంపై అవగాహన పెంచడం, పోషకాహార ఆవశ్యకత గురించి వివరించనున్నారు. కుటుంబాలను స్వశక్తిగా బలపేతం చేయడం కోసం, తల్లీబిడ్డల ఆరోగ్యం ప్రధాన లక్ష్యంగా వైద్య బృందాలు రంగంలోకి దిగుతున్నాయి. వైద్య నిపుణులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారు. మహిళల్లో ముఖ్యంగా గుండెజబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్‌లను గుర్తించి తగిన పరీక్షలను నిర్వహిస్తారు. మహిళలు, కిశోరబాలికల్లో రక్తహీనతను గుర్తిస్తారు. క్షయవ్యాధి స్క్రీనింగ్, మానసిక వైద్యసేవలు, వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలను సైతం చేస్తాం అని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా విశ్వకర్మ జయంత్యోత్సవం



మనగళం, నంద్యాల : చేతివృత్తులు శ్రీ విరాట్ విశ్వకర్మ వలనే అభివృద్ధి చెందాయని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య పేర్కొన్నారు. బుధవారం నంద్యాల కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంత్యోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య మాట్లాడుతూ...విశ్వకర్మ వల్లే చేతివృత్తులు అభివృద్ధి చెందాయన్నారు. కత్తి, సుత్తి, కొడవలి లాంటి చేతి వృత్తుల పరికరాలు విశ్వకర్మ తయారు చేశారని, ఎన్నో దేవతా విగ్రహాలకు రూపాన్ని ప్రపంచానికి విశ్వకర్మ ఇచ్చారన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేతివృత్తుల వారికి అనేక రకాల పథకాలు ప్రవేశపెడుతున్నారని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలన్నారు. చేతి వృత్తుల వారి సాంప్రదాయ హస్త కళా నైపుణ్యాల పెంపునకు, వారిని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమానికి ముందు ముఖ్య అతిథులు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సుభాకర్, డోన్ అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఓబులేసు, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, జిల్లాలోని విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా..తత్పరుడు





4 తరువాయి భాగాము



వెంకట రమణ కాలనీలో ఉన్న కె.ఎన్.ఆర్.పాఠశాలలో చదివారు. ఇంటర్ కోర్సును నగరంలోని నలంద కళాశాలలో చదివారు. ఆనక బి.ఏ.ఎల్.ఎల్.బి. కోర్సును ప్రసూన లా కాలేజీ నుంచి పూర్తి చేశారు.

న్యాయవాది : తాను గత 6 నెలలుగా జిల్లా కోర్టులో జూనియర్ లాయర్ గా ప్రాక్టీస్ చేస్తున్నారు. సీనియర్ న్యాయవాది చెన్నూరు నాగమల్లేశ్వర రెడ్డి వద్ద శిష్యరికం చేశారాయన.


Iskcon Donation Receipt Inbox

admin@iskcondo... 9:19 am
to me

ISKCON PATRON CARE

THANK YOU FOR THE SUPPORT.

Dear Orsu Mahesh Babu, JI,
Receipt No: 0248-01-700004332647719

We are very thankful for your kind support and we realise that Thank you is a Small word for the service you have rendered by giving your hard earned wealth towards the upliftment of society. Please find the Receipt of your Support.

Download Receipts Here!

HARE KRISHNA
Thanking You,
ISKCON TEAM

రుచి-అభిరుచి : తాను శాఖాహారాన్ని ఎక్కువగా ఇష్టపడతారు. నాన్ వెజ్ అప్పుడప్పుడూ తీసుకుంటుంటారు. ఇక అభిరుచంటే..సామాజిక సేవా కార్యకలాపాల్లో నిత్యం బిజీగా ఉండడమే.

సినిమాలు : తక్కువగా చూస్తుంటారు. దైవభక్తి సినిమాలను తిలకిస్తుంటారు.

న(మె)చ్చిన..నటీ,నటులు : ప్రత్యేకించి ఎవ్వరూ లేరు.

బాధ-ఆనందం : బాధలంటే..చెప్పుకోలేనన్ని ఘటనలున్నాయి. కానీ వాటిని చెప్పుకునేందుకు తాను ఇష్టపడరు. ఇక ఆనందించిన సందర్భాలంటే..తమకు సంతానం కలిగినప్పుడు, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సందర్భాలే.

స్ఫూర్తి-ఆదర్శం : తనకు తానే స్ఫూర్తి ప్రదాతనని, తనకు తానే ఆదర్శమంటారాయన.


సమాజ..సేవకుడే : తాను న్యాయవాదిగా అవసరార్థులైన కక్షిదారులకు తగిన న్యాయపరమైన సలహాలు,సూచనలిస్తూనే..మరోవైపు సమాజ సేవకుడిగా సైతం కొనసాగుతున్నారు. గత 5 ఏళ్లుగా తాను చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలె(న్నె)న్నో. అనాథలు,ముసలి వారికి పీపుల్స్ ఛారిటబుల్ ట్రస్ట్,ఇస్కాన్ సంస్థలతో కలిసి పలు సామాజిక సేవా కార్యక్రమాలను తాను నిర్వహిస్తున్నారు. తన,తన కుటుంబ సభ్యుల,మిత్రుల జన్మదినాల సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్లు,లాంటివి పంపిణీ చేస్తుంటారు. అంతే కాకుండా రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలను ఎన్నింటినో తాను నిర్వహించారు. భవిష్యత్తులోనూ మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానంటోన్న తాను వినాయక చవితి పర్వదిన సందర్భంగా తమ కాలనీలో వినాయక ప్రతిమ ఏర్పాటుకు సహకరిస్తున్నారు. ఇలా..తాను చేసిన,చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎన్నో..ఎ(న్నె)న్నో..అంతే కాదు..గుప్త దానాలను సైతం ఎన్నింటినో చేసిన...సేవాతత్పరుడాయన.

ట్రూ...లాయర్ : అసలు..నిజమైన న్యాయవాదంటే ఎలా ఉండాలని తనను ప్రశ్నిస్తే...ఆయన ఒక్కటే చెబుతారు. ఫీజే ధ్యేయంగా కాకుండా, క్లయింట్ సమస్యను చేతనైనంత సత్వరమే పరిష్కరించి,సత్వర న్యాయం అంది వచ్చేలా చూసేవారే నిజమైన న్యాయవాదని తాను నిర్వచిస్తుంటారు.

యువతకు..సందేశం : యువత పెడదోవన నడవరాదు. వ్యసనాలకు అలవాటు పడరాదు, జీవితంలో సరైన లక్ష్యాలను నిర్ణయించుకుని, వాటి సాధనకు శ్రమించి, కార్యసాధకులై, తమకు తోచినంతలో సమాజ సేవకు ఉపక్రమించాలంటోన్న...తాను...యువతకు...ఓ...మార్గదర్శి.


మహిళాభ్యుదయవాది : విద్యతోనే మహిళల వికాసం సాధ్యపడుతుందన్నది తన భావన. అందుకే ఆడపిల్లలను వివక్షతో చూడక,వారిని సైతం మగపిల్లలతో సమానంగా విద్యా,బుద్ధులు చెప్పించి, ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పొందేలా చేసి, వారు ఆర్థిక స్వావలంబన సాధించి,తలెత్తుకుని జీవించేలా చూడాలని తల్లి,దండ్రులకు సూచిస్తున్న తాను...నిస్సందేహంగా...మహిళాభ్యుదయవాదే.

నిరంతర..సేవకుడే : తనను అవసరార్థులెవరైనా రామలింగేశ్వర్ నగర్ లో ఉన్న తన నివాసంలో గానీ, లేదా జిల్లా కోర్టులో గానీ నేరుగా కలవవచ్చంటారాయన. అలా వీలు కాని పక్షంలో తన మొబైల్ నెంబర్ : 81219 55141లో నైనా అర్థరాత్రయినా, అపరాత్రయినా





INTERNATIONAL SOCIETY FOR KRISHNA CONSCIOUSNESS - ISKCON
Donation receipt
His Divine Grace A.C. Bhaktivedanta Swami Prabhupada
Donation Receipt No
0248-01-700004332647719
Donor Details
Mode of Payment (Cheque / Online / UPI / Cash)
Online
Payment Details (Cheque / Transaction Details)
4332647719








సంప్రదించవచ్చంటోన్న తాను...ఓ..స్నేహశీలి.

జీవితాశయం : పదుగురికి చేతనైన సేవ చేస్తూ, నాలుగురికి చేయూతనందిస్తూ,జీవితాంతం ముందుకు సాగడమే తన జీవితాశయమంటోన్న తాను...ఓ...సమాజ హితైషి.

## దొంగ ఓట్లకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ



మనగళం, కర్నూలు సిటీ : జాతీయ కాంగ్రెస్ యువ నాయకులు రాహుల్ గాంధీ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు ఓట్ చోర్ – గద్దె చోడ్ కార్యక్రమంలో భాగంగా సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని బాషా ఆధ్వర్యంలో బుధవారం గడియారం హాస్పిటల్, పాత బస్టాండ్ సర్కిల్ ప్రాంతాలలో దొంగ ఓట్లకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టారు. జిలాని బాషా మాట్లాడుతూ ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాకు ఉందన్నారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని, అయితే ఎన్నికల సంఘం ప్రధాని మోడీ చేతిలో బంది అయ్యిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఉద్యమానికి సంఘీభావంగా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐ ఎన్ టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ఖాద్రి పాషా, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్సి బజారన్న, ఓబీసీ సెల్ చైర్మన్ డీవీ సాంబశివుడు, కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, కాంగ్రెస్ నాయకులు బి సుబ్రహ్మణ్యం, డబ్ల్యూ సత్యరాజు, జోసఫ్ నోయల్, దస్తగిరి వార్డు ఇన్చార్జులు కేశవరెడ్డి హుస్సేన్ భాష మొదలగు వారు పాల్గొన్నారు.

## విశ్వకర్మ అంటే సృష్టికర్త



మనగళం, కర్నూలు సిటీ : విశ్వకర్మ అంటే సృష్టికర్త అని ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు, నిర్మ మహేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్, పొదిలి పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు అన్నారు. మర్రిపూడి మండలంలోని సన్నమూరు విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సోదరి సోదరమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామంతపూడి నాగేశ్వరరావు మాట్లాడుతూ విశ్వకర్మ దైవిక వాస్తు శిల్పి, ఇంజనీర్, విశ్వాన్ని సృష్టించాడని పురాణాలు వివరిస్తున్నాయన్నారు. విశ్వబ్రాహ్మణులు (విశ్వకర్మలు) దేవతల ఆయుధాలను రూపొందించినట్లు దేవతల చేత గౌరవించబడినట్లు పురాణాలు చెబుతున్నాయన్నారు. సన్నమూరు గ్రామ పురవీధుల్లో మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈదుముడి వీరబ్రహ్మం,ఈదుముడి గోవిందయ్య చారి,ఈదుముడి వీరబ్రహ్మం (గంగపాలెం ) నిమ్మల కనక రత్నాచారి,చోడ వెంకటేశ్వర్లు,శ్రీను, చిన్న శ్రీను, దత్తాత్రేయ, పాటి బాలయ్య, ఈదుముడి గురుబ్రహ్మం, ఈదుముడి నరేంద్ర, గట్టుపల్లి సుబ్బరామయ్య, సన్నమూరు సుబ్బారావు పోలేపల్లి శివరామాచారి నీలోజి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## హిట్ అండ్ రన్ కేసులపై సమీక్ష



మనగళం, కర్నూలు క్రైం: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కర్నూలు జిల్లా సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి లీలా వెంకట శేషాద్రి న్యాయ సేవా సదన్ నందు బుధవారం “హిట్ అండ్ రన్ కేసులపై డిస్టిక్ లెవెల్ అధికారుల మానిటరింగ్ మీటింగ్ నిర్వహించారు. కర్నూలు జిల్లాలో 76 హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి 21 కేసుల్లో నష్ట పరిహారం అవార్డు అయిందని అధికారులు జడ్జికి తెలిపారు. అదేవిధంగా నంద్యాల జిల్లాలో 37 హిట్ అండ్ రన్ కేసులకు సంబంధించి 11 కేసుల్లో నష్ట పరిహారం అవార్డు అయిందని అధికారులు వివరించారు. మిగతా హిట్ అండ్ రన్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించి బాధితులకు నష్టపరిహారం త్వరగా అందేలా కృషి చేయాలని అధికారులను ఈ సందర్భంగా జడ్జి ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు, నంద్యాల డీఆర్వోలు వెంకటనారాయణమ్మ, రాము నాయక్, నంద్యాల డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శివా రెడ్డి, కర్నూల్ రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ భారత్ చవాన్, నంద్యాల కర్నూలు డిటిఆర్బి సర్కిల్ ఇన్స్పెక్టర్లు మల్లికార్జున, ఆదిలక్ష్మి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ సంధ్యా రెడ్డి, కర్నూల్ కలెక్టర్ ఆఫీస్ సూపరింటెండెంట్, డీసీఆర్బి ఎస్ ఐ శ్రీనివాసరావు, డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం మొదలగువారు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు





మనగళం, కర్నూలు సిటీ : ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ శ్రేణులు, అభిమానులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్డు పంపిణీ చేశారు. గౌరీగోపాల్ ఎదురుగా ధర్నా చౌక్ నందు రక్తదాన శిబిరం నిర్వహించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మోడీ అభిమానులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర, బీజేపీ నేతలు వేల్పులగోపాల్, బెస్తఈరన్న తదితర నాయకులు ప్రధాని మోడీ సేవలను గుర్తు చేశారు. అనంతరం కోడుమూరు అసెంబ్లీ కర్నూలు నగరంలో కొండారెడ్డినగర్ నెంబర్ మూడు అంగన్ వాడీ కేంద్రంలో ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో టీచర్ మల్లుభారతి, హెల్పర్ మాణిక్యమ్మ, అరుణకుమారి, దేవబుజ్జి ,మాణిక్యమ్మ మాధవి, మేరి, ఈశ్వరమ్మ, సాయిశ్రీ, పార్వతి ,మౌనిక, గౌరీ, రహమాన్ బీబీ, రాజ్యలక్ష్మి, నబియాబి, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులకు ఇబ్బంది లేకుండా వెండర్ జోన్లు

– నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరంలోని చిరు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెండర్ జోన్లను ఏర్పాటు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ వెల్లడించారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పాలకవర్గ సర్వసభ్య సమావేశంలో నగరంలోని 127 ప్రాంతాలను మూడు జోన్లుగా విభజించిన తీర్మానాన్ని కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. స్మార్ట్ సిటీలో భాగంగా అశోక్‌నగర్‌లో 40, బిర్లా కాంపౌండ్‌లో 10 షాపుల ఏర్పాటు ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. పీఎం స్వానిధి పథకానికి సంబంధించి కొత్త మార్గదర్శకాల ప్రకారం రుణ పరిమితిని పెంచినట్లు తెలిపారు. తొలి విడత రూ.10 వేలను రూ.15 వేలుగా, రెండో విడత రూ.20 వేలను రూ.25 వేలుగా పెంచారని, మూడో విడత రూ.50 వేలు యథావిధిగా కొనసాగుతుందని వివరించారు. వెండర్ జోన్లలో కొత్త షాపుల ఏర్పాటుకు ఆసక్తి ఉన్న వ్యాపారులు దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకోసం బాలా భవన్‌లోని మెప్మా కార్యాలయాన్ని సంప్రదించాలని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ పరమేష్, సిఎంఎం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులపై వేధింపులు ఆపాలి

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులపై మున్సిపల్ కమిషనర్ వేధింపులు ఆపాలని సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి ఆర్ నరసింహులు, నగర అధ్యక్షులు వై నగేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కర్నూలు కార్పొరేషన్ అయిన నాటి నుండి శివారు ప్రాంతాల్లో కొత్త కాలనీలు ఏర్పడి ఆరు లక్షల నుండి 8 లక్షల వరకు జనాభా పెరిగిందన్నారు. గత పదిసంవత్సరాలుగా కొత్తగా మున్సిపల్ సిబ్బందిని నియమించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందన్నారు. ఉన్న పాత సిబ్బందితోనే పనిచేయించాలంటే మున్సిపల్ అధికారులకు సచివాలయ ఉద్యోగులకు సవాల్ గా మారిందన్నారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా పనులు చేయించిన పనులు పూర్తి కాకపోవడంతో మున్సిపల్ కమిషనర్ ఉద్యోగులపైన ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. ఎలాగైనా పనులు పూర్తి చేయాలని మానసిక వేదనకు గురి చేస్తూ ఉద్యోగులను సస్పెన్షన్ చేస్తూ ఆర్డర్స్ ఇవ్వడం చాలా దుర్మార్గం అన్నారు. ఉద్యోగుల పైన వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. కర్నూల్ నగర ప్రజల పైన ఇంటి పన్నుల భారాలు వేస్తూ ప్రతి సంవత్సరం 15% ఇంటిపన్ను పెంచి వందలాది కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని చెప్పారు. ఈ డబ్బును కమీషన్ ల కోసం బాగున్న రోడ్లపై రోడ్లు వేయించడం... అనవసరంగా డివైడర్లను పగలగొట్టి కొత్తగా వేయించడం సమంజసం కాదన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా మున్సిపల్ కార్పొరేషన్ లో కొత్త సిబ్బందిని నియమించి కర్నూల్ నగరాన్ని స్వచ్ఛ నగరంగా చేయాలని, మున్సిపల్ ఉద్యోగులపై ఒత్తిడిని తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.

## 25న వైసీపీ జిల్లా స్థాయి ఎస్సీ సెల్ కార్యనిర్వాహక సమావేశం



మనగళం, కర్నూలు సిటీ : ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న వైసీసీ జిల్లా స్థాయి ఎస్సీ సెల్ కార్యనిర్వాహక సమావేశం పోస్టర్లను బుధవారం నాయకులతో కలిసి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. సమావేశానికి ఎస్సీలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నంద్యాల కర్నూలు జిల్లా ఎస్సీ సెల్ ఇంచార్జ్ ఉప్పల యోబు, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుపతయ్య, కర్నూలు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి కన్నెమరకల వెంకటేష్, కర్నూలు టౌన్ అధ్యక్షుడు కమతం పరుశురామ్, ప్రభుదాస్, ఉపాధ్యక్షులు కాశపోగు శ్రీకాంత్, కార్యదర్శి,శివ, ఎగ్జిక్యూట్ మెంబర్ అవతారం, నాగప్ప, పండు,వంశీ కృష్ణ, హరిప్రసాద్, పాల్గొన్నారు.

## బ్యాంక్ రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయండి

– జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్



మనగళం, నంద్యాలం: జిల్లాలోని రైతులకు పంట రుణాలు, మహిళా గ్రూపులు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు, యువత ఉపాధి రంగానికి అవసరమైన రుణాలను తక్షణమే మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ బ్యాంకర్లను సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాలులో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ ( డీసీసీ), డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డీఎల్ ఆర్ సీ) బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ నరసింహారావు, నాబార్డ్ డిడియం కార్తీక్, ఆర్బీఐ ఆర్ఎం రామకృష్ణ, కెనరా బ్యాంక్ ఆర్ఎం సుశాంత్ కుమార్, ఎపిజిబి ఆర్ఎం వెంకటరమణ, ఎల్డీయం రవీంద్రకుమార్, డిఆర్డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి, సంక్షేమ కార్పొరేషన్ల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది మొత్తం రూ. 15,120 కోట్ల వార్షిక రుణ లక్ష్యానికి గాను జూన్ 30 నాటికి రూ. 5,360 కోట్లు మాత్రమే సాధించారని, మిగిలిన లక్ష్యాన్ని నిర్దేశిత త్రైమాసికాల ప్రకారం పూర్తిచేయాలని బ్యాంకర్లను సూచించారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన పంట రుణాలు, ఎమ్ఎస్ఎంఇ, ప్రధానమంత్రి విశ్వకర్మ, ముద్ర, గృహ నిర్మాణ రుణాలు, విద్యా రుణాలు, స్వయం ఉపాధి కోసం స్టార్టప్/వ్యాపార రుణాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యం మేరకు రుణాలు అందించాలని జేసీ సూచించారు. పంట రుణాలకు సంబంధించి రెండు లక్షల రూపాయల వరకు పూచీకత్తు లేకుండా రైతులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. అలాగే కౌలు రైతులకు కూడా రుణాల మంజూరుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రిజర్వ్ బ్యాంక్ నిబంధనల మేరకు ప్రధానమంత్రి జన్ ధన్, పొదుపు లక్ష్మి పాత ఖాతాలను ఆధార్ కార్డ్ లేదా ఓటర్ కార్డు తో అనుసంధానం చేసి ఈకేవైసీ పూర్తి చేయాలని జేసీ సూచించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సరైన సమయంలో చేరేందుకు బ్యాంకులు ప్రధాన పాత్ర పోషిస్తూ, జిల్లా అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు బ్యాంకింగ్ రంగం భాగస్వామ్యం కావాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధిదారులను చేర్చడంతో పాటు మహిళా స్వయం సహాయక సంఘాలకు లక్ష్యం మేరకు రుణాలు అందించాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన పథకాలను సరళంగా, పారదర్శకంగా అందించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. పట్టాదారు పాసు పుస్తకాలు రైతులు ఇవ్వకపోయినా పంట రుణాల మంజూరుకు బ్యాంకర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అలాగే స్టాండప్ ఇండియా రుణాల మంజూరులో నిర్దేశించిన లక్ష్యం అధ్వాన రీతిలో ఉందని, అన్ని బ్యాంకులు ముందుకు వచ్చి ఎస్సీ ఎస్టీ, కొత్త మహిళా లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం కింద రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులు మినహా 57 వేల మందికి రుణాలు మంజూరు చేయాల్సి ఉందని ఈ మేరకు సంబంధిత బ్యాంకర్లు ముందుకు వచ్చి త్వరితగతిన రుణాల మంజూరుపై చర్యలు తీసుకోవాలని సూచించారు. నాబార్డ్ డీడీఎం కార్తిక్ మాట్లాడుతూ దీర్ఘకాలిక పెట్టుబడులు, అత్యధిక దిగుబడినిచ్చే ఉత్పాదక పంటలకు రైతులు మార్పు చెందితే సంబంధిత రైతులకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (17.09.2025) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (17.09.2025) సాయంకాలం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయ ప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలాముకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

## విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండండి...ఉగ్రసేనా రెడ్డి.

మన గళం అవుకు : విద్యార్థులు డ్రగ్స్, మొబైల్ లాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని అవుకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉగ్రసేనారెడ్డి బుధవారం అన్నారు.మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సామాజిక అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల టిడిపి అధ్యక్షుడు ఉగ్రసేనారెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, మంచి అలవాట్లను



అలవర్చుకోవాలని , డ్రగ్స్ మరియు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని వాటికి వ్యసనపడితే ఎదురుపడే



పరిణామాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, రఘునాథరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డోన్ లో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బిజెపి నాయకులు





మన గళండోన్ పట్టణంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సెప్టెంబర్ 17 న జరుపుకోవడం మన అందరికీ ఆనందదాయకమైన విషయం అందులో బాగంగా డోన్ పట్టణములో ఈరోజు బుధవారం పాతబస్టాండ్ నందు బీజేపీ నాయకులు, కార్యకర్తలు మోడీ అభిమానుల మధ్య డోన్ పాతబస్టాండ్ నందు నరేంద్రమోడీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కటింగ్ చేసిన డోన్ %ఋూ% శ్రీనివాసులు బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి, అనంతరం ప్రధాని జన్మదినము సందర్భంగా అక్కడ ఉన్న పేదలకు మిఠాయిలు పంచుతూ అన్నదానం నిర్వహించారు.వారు మాట్లాడుతూ భారత ప్రధాని గా 11సంవత్సరాలనుండి బాధ్యత నిర్వహిస్తూ ప్రపంచదేశలలో భారత దేశాని అగ్రగమిగ నిలబెట్టడానికి అహర్నిశలు కష్టపడుతున్న కర్మ యోగి మోడీ అని కొనియాడారు. ఈ కార్యక్రమము డోన్ పట్టణ %జఱ% ఇంతియాజ్ బాషాగారు, రూరల్ %జఱ% రాకేష్ బీజేపీ నాయకులు రాజపుత్ కమలేష్, ఆర్మీ




రామయ్య, ఓబీసీ నాయకులు కేసీ మద్దిలేటి, నాగార్జున,అవుకు వెంకటేశ్వర్లు, %నఖ% హరినాయుడు, ఉమ్మాజి రావ్, దామోదర్ నాయుడు, రామచంద్ర నాయుడు,లక్ష్మణ్, మరియు బీజేపీ నాయకులు నరేంద్ర మోడీ అభిమానులు పాల్గొన్నారు

## కోడుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము

మన గళం కోడుమూరు : కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఉదయం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము సూపర్డెంట్ బి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈరోజు వృద్ధులు మరియు మహిళలు చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి తగు జాగ్రత్తలు వారి ఆరోగ్యానికి సంబంధించిన సూచనలు ఇవ్వడం జరిగింది ఈ రోజు ఆసుపత్రిలో 196 మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన మెగా క్యాంపు నిర్వహిస్తున్నట్లు కూటమి ప్రభుత్వం మహిళలందరికీ ఆరోగ్య విషయంలో రక్షణ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పథకాన్ని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 24వ తేదీన కోడుమూరు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెగా క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు అన్ని రకాల జబ్బులకు పదిమంది స్పెషలిస్ట్ డాక్టర్లు ఈ ప్రోగ్రాం లో పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందులో ప్రధానంగా మహిళలకు ఆరోగ్యంపై అవగాహన పెంచడం, పోషకాహార ఆవశ్యకత గురించి వివరించనున్నారు కుటుంబాలను స్వశక్తిగా బలపేతం చేయడం కోసం, తల్లీబిడ్డల ఆరోగ్యం ప్రధాన లక్ష్యంగా వైద్య బృందాలు రంగంలోకి దిగుతున్నాయి. వైద్య నిపుణులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంటారు. మహిళల్లో ముఖ్యంగా గుండెజబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్‌లను గుర్తించి తగిన పరీక్షలను నిర్వహిస్తారు. మహిళలు, కిశోరబాలికల్లో రక్తహీనతను గుర్తిస్తారు. క్షయవ్యాధి స్క్రీనింగ్, మానసిక వైద్యసేవలు, వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలను సైతం చేస్తారని ఈ సందర్భంగా సూపర్డెంట్ నాగరాజు తెలియజేశారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు పి హదసా మరియు పి పెద్దయ్య మరియు ఎం గిరి భాస్కర్ స్టాఫ్ నర్స్ కే లక్ష్మి హాస్పిటల్ సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు





## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని కూటమి నేతల ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్లో రోగగ్రస్తులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ

మన గళం కోడుమూరు: కోడుమూరు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ హాస్పటల్ నందు నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు కప్పట్రాళ్ల మహేష్ నాయుడు ఆధ్వర్యంలో బెడ్లు పండ్లు కాన్పుల వార్డులోని బాలింతలకు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ జీవితం ఎంతో ఆదర్శనీయం అడుగడుగునా త్యాగాలతో కూడుకున్న చరిత్ర కలిగిన మహనీయుడు మన దేశ ప్రధాని కావడం ఎంతో గర్వకారణం అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన టిడిపి యువ నేత కోట్ల కౌశిక్ రెడ్డి పండ్లు, బెడ్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని హాస్పటల్లో అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరిని పలకరించి వారి సమస్యలు తెలుసుకుని హాస్పటల్ సూపర్డెంట్ నాగరాజుతో మాట్లాడి వీలైనంత తొందరగా వారు కోలుకునే విధంగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా కోట్ల కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటుందని ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని ఆయన అన్నారు.అలాగే రానున్న స్థానిక ఎన్నికల్లో కుటమి ప్రభుత్వంగా ముందుకెళ్తామని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తాము పని చేస్తామని స్థానికంగా వస్తున్న వర్గ పోరు వదంతులు అబద్ధమని పార్టీ ఆదేశిస్తే తాము ఎవరితోనైనా కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. టిడిపి పార్టీ పరంగా టిడిపిలో ఉన్న ప్రతి కార్యకర్త మరియు నాయకులు అందరూ నా కుటుంబ సభ్యుల లాంటి వారేనని పార్టీకి నిజాయితీగా పనిచేసే ఏ కార్యకర్త కోసమైనా వర్గాలతో సంబంధం లేకుండా తాము ఎంత దూరమైనా వెళ్తామని కార్యకర్తలకు న్యాయం జరిగేదాకా అండగా నిలుస్తామని ఆయన అన్నారు. స్థానిక ఎన్నికల్లో టిడిపి పార్టీ ఆదేశాల ప్రకారం పనిచేస్తామని ఆయన అన్నారు. టిడిపి మరియు కుటమి ప్రభుత్వాల ప్రతిష్టని మరింత పెంచే దిశగా తాము ముందుకెళ్తామని ఆయన చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపర్డెంట్ నాగరాజు హాస్పటల్ సిబ్బంది మరియు బిజెపి మాజీ మండల అధ్యక్షులు సురేంద్ర,



సీనియర్ నాయకులు కృష్ణ హనుమంతు మిసికిన్ శీను టిడిపి నాయకులు పండ్ల నరసింహులు లింగం లక్ష్మయ్య విజయ్ శివ హేమంతు రఘు సురేష్ జనసేన నాయకులు రాము హరి తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుడు...ప్రధాని మోదీ

- మరో 25 వసంతాలు దేశ ప్రధాని మోదీయే
- ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర
- ఘనంగా ప్రధాని మోదీ 75వ జన్మదిన వేడుకలు
- శ్రీ రాఘవేంద్ర నగరూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్ల పంపిణీ
- మున్సిపల్ పాఠశాలలో కేక్ కోసిన భాజపా నేతలు

(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : మహనీయుడు ప్రధాని మోదీ అని శ్రీ రాఘవేంద్ర నగరూరు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు,ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర అన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 75 వ జన్మదిన సందర్భంగా రోగులకు పండ్లు,బిస్కెట్లు,బ్రెడ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ పురోగతికి ప్రధాని మోదీ గణనీయమైన రీతిన శ్రమిస్తున్నారన్నారు. దేశ ప్రతిష్టను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప నేత మోదీయేనన్నారు. ప్రధానిగా మోదీని మరో 25 ఏళ్ల కాలం పాటు ఏకగ్రీవంగా ఎన్నుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం భాజపా కోశాధికారి,ప్రముఖ న్యాయవాది లోకేష్ మాట్లాడారు. కార్యక్రమంలో భాజపా నేత,న్యాయవాది కోటి యాదవ్,సుమన్ టీవీ ఇంఛార్జ్ ఎన్.కిరణ్,సీనియర్ కరెస్పాండెంట్ యస్.బి.నందకిషోర్,హీరా ఇన్ సర్వీస్ అపార్ట్మెంట్స్ ఇంఛార్జ్ వేముల శివప్రసాద్,కెమెరామెన్లు నాగేంద్ర,వికాస్ రాజ్,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కాటం సాయి, కల్లూరు మండల వాల్మీకి సంఘం అధ్యక్షుడు పర్ల శివ,సివిల్ ఇంజనీర్ గోపాల్,హీరా ఇన్ సిబ్బంది పాల్,మహేంద్ర,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

**ప్రధాని మోదీకి క్షీరాభిషేకం :** భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన సందర్భంగా నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ సర్కిల్ వద్ద ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి భాజపా శ్రేణులు క్షీరాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి,మోదీకి జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం అదే కాలనీలో ఉన్న మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో,అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారులకు చాక్లెట్లు,కేక్,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా,కూటమి నేతలు వేముల శ్రీధర్, మంజునాథ్,కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జయశ్రీ,భాజపా 1వ మండల అధ్యక్షురాలు మనోహరి, కోటి యాదవ్, వేల్పుల గోపాల్, బెస్త ఈరన్న,తదితరులు పాల్గొన్నారు.


































Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310